శ్రీ శ్రీధరాయనమః.

శ్రీమద్వేంకటగిరి సంస్థానాశ్రితులలో నొకరగు

శ్రీమాన్ శ్రీమత్కొమాండూరు

శ్రీనివాసాచార్యకవి

ప్రణీతమగు

శ్రీ

మహాభారతారణ్యపర్వమునందలి

ఉపశ్లోకాంధ్రీకరణముతోఁ జేర్పఁబడిన సంపూర్ణమైన

యక్షప్రశ్నములు.

ఇది

శ్రీమద్వేంకటగిరి సంస్థానాధిపతులచే

సముద్రితగ్రంథచింతామణియందుఁ

ప్రకటనమునకై పనుపఁబడి

తదధిపతులగు

పూండ్ల రామకృష్ణయ్యచే

వ్రాయఁబడిన పీఠికతో ముద్రితమై, ప్రకటితమయ్యెను.

ఎంపరరు ముద్రాక్షరశాల.

నెల్లూరు.

1904.

ఉపోద్ఘాతము.

శ్రీమన్నారాయణాంశ సంభూతులగు వ్యాసభట్టారకులచే విరచిత
మైన శ్రీమహాభారతము నాంధ్రీకరించిన కవిత్రయము యథాసంస్కృత
ముగా వ్రాయక యొక్కొకచోఁ గథను సంగ్రహించుచు వచ్చిరి.

ఏయేచోటుల నెట్లు సంక్షేపించినను ధర్మస్వరూపులైన ధర్మదేవ
తాధర్మజుల యమానుషములును నత్యద్భుతములును నైనప్రశ్నోత్తరముల
గు యక్షప్రశ్నములు నాఁ బ్రసిద్ధికెక్కిన వానిలో సగమునకుమించి పా
నుంగువడియుండుట యొప్పియుండలేదనియు, సంస్కృతము నెఱుంగని
యాంధ్రులకు నవి యగోచరంబనియుఁ గొందఱు నామిత్త్రులు, లుపశ్లోక
ములను దెలింగించమని ప్రోత్సాహపఱిచినందున వానినియథా సంస్కృత
ముగ నీలకంఠవ్యాఖ్యానము ననుసరించి నానేర్చినవిధంబున వ్రాసితిని.

ఎఱ్ఱాప్రెగ్గడగారు తెనిఁగించినవానిని నారచించినవానినిఁ బ్రశ్నోత్తర
ములామూలాగ్రముగాఁ దెలియుటకై వరుసగా వ్రాసితిని. అందుఁ బూ
ర్వ విరచితములు ప్రాచీనము లనియు, నాయొనర్చినయవి నూతనము
లనియు నాయాపద్య ప్రారంభములయందు వ్రాయఁబడినవి.

ప్రబంధ పరమేశ్వర బిరుదాంకితులగు నెఱ్ఱాప్రగడగారి పద్యముల
వరుసలో నాపద్యములుండుట దివ్యవజ్రమణిమాలాంతర్గత కాచమణుల
భంగి నొప్పునని నమ్ముచున్నాఁడను.

ఇందలి కథాసందర్భము దెలియుటకై ప్రశ్నోత్తరములకు ముం
దుఁగొన్నియుఁ గడపటఁ గొన్నియు భారతములోని పద్యములు వ్రాయఁ
బడినవి.

ఇట్లు సుజన విధేయుఁడు

తే 29 ది ఆక్టోబరు
1903 సం॥

కొమాండూరు శ్రీనివాసాచార్యుఁడు.
శ్రీ వేంకటగిరి సంస్థానాశ్రితుఁడు.

పూండ్ల రామకృష్ణయ్యచే వ్రాయఁబడిన

యక్షప్రశ్నముల పీఠిక.

1. ఈగ్రంథమును శ్రీమాన్ కొమాండూరు శ్రీనివాసాచార్యులవారు రచియించిరి. వీరిపుడు శ్రీమద్వేంకటగిరియందు నివసించి, వృత్త్యంతరముచే జీవయాత్ర డపుచు, శ్రీవేంకటగిరిసంస్థానాశ్రితులలో నొక్కరైయున్నారు. ఈగ్రంథమే వీరి ప్రథమకవిత్వము గాదు. వీరు ప్రప్రథమమునఁ గపిలాచిత్రకాయోపాఖ్యానమును వ్రాసియున్నారు. ఇది ముద్రితము. మఱియు, "బేతాళపంచవింశతి" అను విక్రమాదిత్యవిజయము నించుమించు 2000పద్యములుగలదానిని (ఇది యముద్రితము) రెండవ 'యదుశైలమాహాత్మ్యము' అనుదానిని (ఇదియు నముద్రితము, 1600 పద్యములం గలది) ఋతువిలాసమును మఱియొక కబ్బమును ననేకచాటుధారలను రచియించియున్నారు. వీరి వయస్సు 42 వత్సరములుండును. వీరితండ్రిగారును బండితులుగనుండి పూర్వము నెల్లూరిపురమతల్లియందే నివసించుచుండిరి.

2. ఈగ్రంథకర్తగారు వ్రాసిన యుపోద్ఘాతమువలన విషయమంతయుఁ బాఠకులకుఁ దెల్లము. కవిత్రయముయొక్క భారతాంధ్రీకరణముంగూర్చి యిక్కడ షమెక్కువగా వక్కాణింప నక్కఱఁ గలవారముగాముగాని వారనేకఘట్టముల దముయిష్టానుసారముగా నప్పటి దేశకాలపాత్రములననుసరించి వ్రాసియుండరని తోఁచుచున్నది. అట్టిముక్తపదములలో "భగవద్గీత" యొకటియై యందఱకు నగపడెడి. దీనిని శూద్రాదులు వినరాదనియో, పఠింపరాదనియో, మఱియేకారణమో యూహింపఁజాలముగాని యాంధ్రమునఁబూర్తిగాఁ దెలిఁగింపకుండినారు. ఇంక నిట్టిఘట్టము లనేకములున్నవి. వానివిషయము ప్రకృత మనవసరముగాన విరమించితిమి.

3. ఇయ్యక్షప్రశ్నముల నంధ్రీకరించినవారు శ్రీమన్నృసింహపురాణము హరివంశము మొదలగు గ్రంథరాజములఁ దెనింగించి "ప్రబంధపరమేశ్వరుఁడు" అని

పేరువహించినట్టి యేతా౹ప్రెగ్గడగారు. కారణమేమో తెలియదుగాని, మూలమున్న ప్రశ్నోత్తరములనన్నింటిని దెనిఁగింపని విషయము విచారణీయము. ఇది భాగవతలవంటి వేదాంతవిషయముంగలదియుఁ గాదు. మఱియు నాంధ్రీకరించుటకు గ్రంథబాహుళ్యముగలదియుఁ గాదు. ఇప్పటిన సంస్కృతమున షుమారు 150 శ్లోకములున్నవి. వీనిలోఁ గొన్నింటి నాంధ్రీకరించుటకును, మఱికొన్నింటిఁ దెలిఁగింపకుండుటకును గల హేతువగపడదు. అట్టిలుప్తశ్లోకముల నాగమాంతార్థములెవ్వరు గోచరింపవు. ఇంతియగాదు. ఒక్కొక్కశ్లోకమునయున్నట్టి విషయములఁ గొన్నింటి నైకొని కొన్నింటిమాని నారు. ఒక యుదాహరణముఁ గనుఁడు.

శ్లో॥ ఇంద్రియార్థాననుభవన్ బుద్ధిమాన్ లోకపూజితః
సమ్మతస్సర్వభూతానా ముచ్ఛ్వసన్ కోనజీవతి॥

అను నీ శ్లోకమునఁగల పూర్వార్థమునంతయువదలి యుత్తరార్థమునంగల 'ఉచ్ఛ్వసన్ కోనజీవతి' అనుదానిం బ్రశ్నోత్తరముతోఁ జేర్చి యిట్లు

క॥ నావుడు నతఁ డాతనితో । జీవన్మృతుఁడెట్టివాఁడు చెప్పుమనుటయు౯
దేవాతిథిపితృభృత్యజ । నావళులకు నిడక కుడుచునతఁడని చెప్పె౯॥

అని వ్రాసిరి. పైశ్లోకమునకుఁగల ప్రత్యుత్తరము సంస్కృతమున నిట్లు విపులముగ వ్రాయఁబడియున్నది.—

శ్లో॥ దేవతాతిథిభృత్యానాంపితౄణామాత్మనశ్చయః
ననిర్వపతిపంచానా ముచ్ఛ్వసన్నసజీవతి॥

పైపద్యము మూలానుసారిగాదనియెంచి యిక్కవి ప్రశ్నోత్తరశ్లోకముల మరలఁ దెలిఁగియున్నాఁడు. వానిని 3- 4- పుటలలోఁ గనవచ్చును.

పై శ్లోకములవరుసయందు క్షత్రియధర్మములు ప్రారంభమైనట్టి " శ్లో॥ కింక్షత్రియాణాందేవత్వఙ్కశ్చధర్మః సతామివ' అనుశ్లోకము మొదలు వరుసగా 4 శ్లోకములను వదలినారు. అవ్వల మూఁటి నాంధ్రీకరించిరి. తర్వాత రెంటి వదలిరి. మరల రెంటి నాంధ్రీకరించిరి. ఆపిమ్మట మూఁటిని విడచిరి. పెండియు నొకదానిం దెనిఁగించిరి. అవల 16 శ్లోకముల వదలిరి. సమష్టికిఁ బ్రశ్నోత్తరములు చేరియించుమించుగా 70 శ్లోకములకుఁ బైఁగా నాంధ్రీకరింపకమానిరి. ఇన్నింటిఁ దమయిష్టానుసారముగ మానుటకుఁగలకారణమరయునది. అది వాచామగోచరము.

3. ఎఱ్ఱన గారాంధ్రీకరించిన పద్యములకును మూలమునకుఁ గొన్ని భేదము లగపడుచున్నవని వ్రాయుటకు జంకుచున్నారము. అయినను పండితసింహులిది మిత్రమని నిర్ణయించి, యోగుబాగులం దెలిపినంగదా యిట్టివిషయము లోకమునకుం బ్రయోజనకారియగునని మేమిట్టి తెంపరితనము నవలంబించితిమి. ఈ గ్రంథమున 7వ పుటలోనున్న 4వ పద్యమునందలి 'విషమనంగ నెయ్యది' అను ప్రశ్నమునకు వెంటనే వ్రాయఁబడిన పద్యమున 'విషమగు విప్రధనము' అని యగపడుచున్నది. మూలమున 'ప్రార్థనా విషమ్' అనియున్నది. ప్రార్థించుట విషమని మూలాభిప్రాయము. ఇట్టిమార్పు నొనర్చుటకుఁగల కారణమరయునది.

మఱియు 6వ పుటలోనున్న ప్రశ్నమగు వచనమునందు "మనుజుం డెయ్యది పరిత్యజించి సర్వజనప్రియుండును, నిశ్శోకుండును, నర్థవంతుండును, సుఖియును నగు" అను ప్రశ్నమునకు వరుసగా వ్రాయఁబడిన యుత్తరములలో "విషవె యర్థాఢ్యుఁడగు లోభ మొనర విడిచి" అనియుత్తరమున్నది. మూలమున "కామం హిత్వార్థవాన్ భవతి" అని యున్నది. పద్యమున లోభమొనరవిడిచి యని యుంటకును శ్లోకమునఁ "గామంహిత్వా" అనియుండుటకును గల కారణ మరయునది. కామ క్రోధ లోభ మోహములకు భేదమున్నదిగదా. కామమనఁ గోరికయని యర్థము. అదియే యాశ. లోభమన్నఁ బిసినితనము. ఇదియు నొకవిధమగు నాశయని కొందఱి యభిప్రాయము. ఇందలి యుక్తాయుక్తమును విచారించునది. మఱియు 11వ పుటలోనున్న "సీ॥ శ్యామాంగు నారక్త జలరుహనేత్రు" అను సీసము స్వేచ్ఛగా వ్రాయఁబడినది. దీనిమూలశ్లోకముల "యస్య నాగసహస్రాణాం దశసంఖ్యైన వైబలమ్" అని భీమునకు విశేషణవాక్య మగపడుచున్నది. దీనియర్థమే యిందగపడదు. ఇందులకు నాసీసమున 'భీమఫల్గును లతిభీమబలులు' అని మాత్ర మగపడెడి. ఈ సీసపద్యము నాలుగైదుశ్లోకములకుఁ దెలుఁగుగ నగపడుచున్నది.

మఱియు 7వ పుటలోనున్న 'అనిన నతఁడు లోకమున కెయ్యదియ దిక్కు' అను పద్యముయొక్క మూలశ్లోకమునఁ గట్టకడపటి పాదమునందు 'తతఃపిబ హరస్వచ' అనియున్నది. ఈపాదభావమే పద్యార్థమున లేదు. ఇందులకుఁ గారణము మృగ్యము.

4. ఇఁక నీనూతనకవికవిత్వము, రసవంతమై, పొల్లుపదములు తఱచులేక మూలానుసారమై యొప్పుచున్నది. 9వ పుటలోనున్న సీసపద్యమున 'నతుయ్యానరకంబు

ననుభవించుననునది పునరుక్తియని కొందఱకు సంశయము నరెడిని. ఇది మూఁడు శ్లోకములకుఁ దెలుఁగు. ఆ శ్లోకములలోఁ బ్రతిశ్లోకమునకును గట్టకడపట 'సోఽక్షయం నరకం వ్రజేత్' అనియున్నది గాన దీనను త్రిరావర్తము ప్రయోగింపఁబడినది. సంస్కృతముననున్నట్లే యిందున మూఁడు పద్యములుగా వ్రాసినచో నీపునరుక్తి తప్పియుండుఁ గాఁబోలు. 4వ పుటలో నఖిలభూతములకు ననుపద్యమున "మోక్షసాధనం బదెద్ది" అని ప్రశ్న వ్రాయఁబడియున్నది. మూలమునందు "అమృతం కింస్వి ద్రాజేంద్ర" అనిమాత్రమే యున్నది. మోక్షమెయ్యదియను నర్థమునిచ్చు పదము లందున్నవి గాని మోక్షసాధన మెద్దియను నర్థమునిచ్చు పదములు మూలమున లేవు. ప్రత్యుత్తరమున 'సనాతనధర్మ మదే చెలంగు నీక్షితిపయి మోక్షపుం బదమొగిం ఘటియింపఁగఁ జేయు మార్గము' అనియును వ్రాయఁబడినది. 'సనాతనోఽమృతో ధర్మో' అని ప్రత్యుత్తరము మూలమందున్నది. దీని న్మూల విరుద్ధమనఁజనదు. ఇది సంస్కృత వ్యాఖ్యానానుసారముగ వ్రాయఁబడియున్నట్లు గ్రంథకర్తగారే నిర్ణయించియున్నారుగదా. కొన్ని పద్యములు మూలముతోఁ దులఁదూఁచినట్లున్నవి. అట్టివానిలో నొకదానిని మాత్రమిం పుదాహరించెదము. ఇందు నెనిమిదవ పుటలోనున్నట్టి పద్యముం దీని మూలముం గనుఁడు.

క॥ మును లెద్దానిని స్థైర్యం।బని చెప్పిరి ధైర్యమెయ్యదని చెప్పిరి నె
 మ్మిని స్నానంబన నెయ్యది। యెనయం దానంబనంగ నెయ్యది చెపుమా॥

శ్లో॥ కింస్థైర్య మృషిభిః ప్రోక్తం కించ ధైర్యముదాహృతమ్
స్నానంచ కింపరం ప్రోక్తం దానంచ కిమిహోచ్యతే॥

5. ఇఁక నిక్కవి వ్రాసిన గ్రంథములలోనుండి కవితాశైలి తెలియుటకై కొన్ని పద్యముల నిందుఁ బ్రకటించుచున్నారము.

ఋతువిలాసము.

చ॥ వికసిత నీరజాస్యయును విస్ఫురితోత్పల భాసురాక్షియు న్
వికచ మనోజ్ఞ కాశరుచి విభ్రమితామలచేలయుం బ్రఫు
ల్ల కుముదకాంతిపుంజ సువిలాసయునౌ తరుణీవతంస మ
ట్లకుటిలలీల నొప్పు శరదాగమమిం పెనయింప కుండునే॥ శరత్తు.

చ॥ సరస సుమాసవావళుల సౌరభమ్ముల్జనియించు మోములన్
బరువడిఁ బుచ్చునూర్పుల సువాసన లంగములందుఁ బర్వ నొం
డొరుల మేనులొక్కటిగ నొప్పఁగ దంపతులొయ్య నిద్రలం
బరఁగిరి కామకేళులను బల్విడిఁ జొక్కి విచేష్టితాంగులై॥ హేమంతము॥

చ॥పులు దుడువంగమించు బలు పొన్నలెనున్న మెఱుంగుమేనులున్
గొలుకుల క్రేవఁ గెంపుఁజవిఁ గుల్కుచు పీనులనానుకన్నులుం
గలిగి నిశావసానములఁ గాంతలు గేహములందుఁ గ్రాలి ర
జ్జలజ నివాసినీక్రమతఁ జారువిలాసము లేర్పరింపుచున్॥ శిశిరము॥

చ॥కటులను లంబమేఖలలు గబ్బిచనుంగవలందు హారముల్
పటుతరమన్మథాస్త్ర పరిబాధిత కోమలగాత్ర వల్లులున్
దటుకునఁ దాల్చి యమ్మధువు దార్కొనఁగోయిల లట్టుపల్కు న
క్కుటిల శిరోజ లుమ్మడిని గ్రోల్కొని రొక్కటఁ బాంథచిత్తముల్॥ వసంతము॥

చ॥వరిసి పిఱుందు లాననఁగను జెంపుగఁ గ్రమ్మ శిరోజపాళితోఁ
బరిమళ మంజుల ప్రసవ భాసురమాళి తటాలితోడ బ
ల్సరులను మించుగుత్తమగు చన్నులతోడను మద్యవాసనా
కరముఖపద్మతో నతులఁ గాముకకోటిని దన్పిరంగనల్॥ వర్షర్తు॥

గ్రీష్మర్తు వర్ణనము.

చ॥ శివిరి నిదాఘవేళ యరుదెంచెను బోఁటి శరంబువేఁడిమిన్।
నెవడెడి వేవెలుంగు భజనీయుఁడుగాఁదగు చందమామయున్।
జవిలి మనుంగ నింపగు నుదంబును రమ్యదినాంత సంఘమున్।
సవసవగా శమించిన యనంగుఁడునై కడునొప్పమీఱఁగన్॥

చ॥ఇరులగమిన్ హరించు రజనీనునిచే మురిమించురాత్రులున్।
హరువుగఁ గాలిలు చిత్రజలయంత్రములంబొలుపారు గేహముల్।
సరసపుఁ జంద్రకాంతమణిజాల వితర్దులుగల్గి చెన్నుగన్।
బరఁగె నిదాఘవేళఁ జనవార మనోజ సుఖోపభోగ్యమై॥

చ॥ అనువుగ నొప్పె గ్రీష్మసమయంబున రాత్రులు చందనాదులన్
మనసుకొను మంచి తావుల సమున్నత వైఖరి మించు మేడలున్।
ఘనకబరీ ముఖానిల వికంపిత మధ్యము లంగజోరుదీ।
పనమగు తంత్రిపాటలు నవంబుగఁ బ్రోడలకింపుఁ గూర్చుచున్॥

చ॥ వలిపపుటొల్లెకట్లఁ జెలువంబగు మేఖలల న్నితంబముల్।
మలయజచర్చల న్విపులమౌక్తికహారములన్ గుచంబులున్।
జలములనాడి యుద్ద పలుచందపుఁ దావులఁ బొల్చి పెన్నెరుల్।
గలిగ ప్రియాళి తాపములఁ గ్రన్ననఁ బాపుదు రోజఁ గామినుల్॥

చ॥ ఖరకర చిత్రరశ్మలను గ్రాఁగి కరంబు విదహ్యమానమా।
సరణినిఁ దపరేణువుల సంతతి రేఁచి యధోముఖంబుగా।
గిరిగొను వక్రయానములఁ గేరి పొరింబుసపెట్టు గాలి య
ప్పరుసున నెమ్మి క్రింద భువిఁ బ్రాఁకెడి సర్పణిభంగిఁ గ్రాలెడున్॥

చ॥ అనిశము రాగరంజితములై తగు లత్తుక లింపుఁ బెంపఁ జె।
న్నొనరెడి నూపురప్రభ లనొప్పు రళించు వధూపదంబులన్।
మొనసెడి రాకపోకలను మ్రోయు మనోహర హంసకధ్వనుల్।
జనముల మానసంబు లవశంబొనరించెను శంబరారికిన్॥

ఉ॥ మంచుల మించులందొలఁకు మౌక్తికహారము లొప్పమీఱఁగా।
నంచిత చందనద్రవ సమర్పణఁ జేసి వధూకుచంబులున్।
గాంచనమేఖలా లసిత గాఢ నితంబము లింపుఁ గూర్చి పే।
పెంచె సముత్సుకంబు పృథివీజనకోటి మనోంబుజంబులన్॥

చ॥ సవురుగ నింపుఁ గూర్చు తనుసంధుల నెల్లెడ నోలిఁ జెమ్మటల్।
దివరి స్రవించుచుండ బలు తేఁకువ దట్టపు వాసము ల్విసన్।
విడిచి యొలంతి యొల్లియలఁ డిప్పని చన్నులమీఁదఁ గప్పి ర।
య్యవసరమందుఁ బ్రోడలగు నంబుజపత్ర విశాల లోచనల్॥

ఉ॥ గందపుసీటి తుంపురులఁ గైకొని వీవనఁ బుట్టు తెమ్మెరల్।
సెందిన హారము ల్వొలయుసిబ్బెపుగుబ్బలమీఁది పూఁతలున్।

క్రొందగ వీణలం బొడము కాకలి గీత రవంబులప్పుడు ।
న్నొందిన యట్టులుండు మరునుద్ధతి వేలొకండఁ జేయ నేరిచెన్ ॥
॥తెల్లని మద్దిచిప్పలను దిన్నని జవ్వని యొల్లి రాత్రులం ।
దల్లనఁ జొక్కి కూర్కఁగఁ దదాననమల్లదె నుత్సుకంబు గం ।
ధిల్లఁగఁ జూచి చూచి కడుఁ దేకువ రే తుదలందుఁ దోఁచు జా ।
బిల్లికరంబు సిగ్గుగొను వీఁకను బాండురత వహించుచున్ ॥
। ఇంతులఁ బాయుటన్ దలుచుటిం గలమెంతయు మానసంబులన్ ।
బంతము మీఱ నేర్పఁగఁ బ్రవాసుల సహ్యమరుత్సమాహతా ।
త్యంత పరాగ పుంజముల నబ్జహితోగ్ర కర ప్రతాపితా ।
నంతను గన్ను లెత్తి కనరాలరిఁ గేమనఁ జాలరి య్యెడన్ ॥
॥మృగములు పెల్లు టెండలను మిక్కిలి తాపముఁ జెంది యెంతయున్
దగగొని చెట్టు పాటులను దాలువు లెండె వనాంతరంబులన్ ।
బొగులుచు నంజన చ్ఛవినిఁ బోలి చెలంగఁగ నీలులంచు గాకిన్ ।
గగనముఁ జూచి నిక్కుడుఁ దగం దలఁపు ల్పొలి పోవుచుండఁగన్ ॥

బేతాళపంచవింశతిక.

॥ అచ్చపలాంగి నోవృగతి నందముగా సృజియించి నల్వ దా
నాచ్చెము లేని యాబిడ మహోచిత సౌష్ఠవమట్టె చూచి ము
న్నచ్చర మచ్చకంటులను నచ్చుగఁ జేసెదు నాఁడు నాకు నీ
మెచ్చగు నేర్పు గల్గదని మిక్కిలి చిన్నతనంబు నొందెదున్ ॥ ఉ 1.
॥కలదిలఁ బూర్వతోయనిధి గట్టున నొక్కపురంబు దేవతా
నిలయముల న్మనోహర వనీ నిచయంబుల రమ్యభిత్తికా
వలయిత సౌధ గేహముల భవ్య తటాక సరోవరంబులన్
వెలయుచుఁ దామ్రలిప్తమన వేలుపుతేని పురంబు డంబునన్ ॥ చ 2.
॥యువజన మానసంబులను నుద్ధతి మైఁ జులువుచ్చు నమ్మనో
భవుఁ డసమాన కోపమున వంచిన వింటను వల్లికావళుల్
నవురుగ నెక్కువెట్టు శరజాలమనంగ లతాంత కోటులం
దవిరళలీలఁ గూర్చు గొనయంబు లనంగ నెసంగె భృంగముల్ ॥ చ 3.

క॥ మనసిజ చూత శరార్చులు। మనమున దరికొనఁగ వివశమాన యగుచుట న
న్ననఁబోడి వీణ మొఱసెను। వనుఁగుం జెలివోలె వ్యాకులాలాపములన్॥ ౪

క॥ మదను విరివారసమ్మ్నల। కెద యమ్ముల పొదిగనయ్యె నీకవో సఖరా।
మది మోహణ మొనరించిన। మదిరాయిత నేత్రఁ గూర్చుమా యెట్లయినన్॥ ౪

శ్రీ యదుశైలమాహాత్మ్యము.

ఉ॥ అన్నువ మోముదమ్మి తెలుపారెను బోనము మీఁది వాచవుల్
సన్నగిలెన్ మెఱుంగు వలిచన్ను మొనల్ నలుపొందెఁ దోడుతోఁ
సన్నపుఁగౌను దీఁగ విలసద్గతి బల్పు గడించె నెన్నడల్
దిన్ననఁగాంచె సిద్ధురలు తీఱివయ్యెము నాఁడు నాఁటికిన్॥ ౪

క॥ చిలువ వసించెడు నెలవున। నెలవుకొనవచ్చు, మందు నిప్పుల నడుమన్
నిలువఁగ వచ్చును హరిభ। క్తుఁ గలఁచెడు వానియింటఁ గూడదు నిలువన్॥ ౪

చ॥ చెలువగు పూవుగుత్తులనఁ జిక్కనిచన్నులు, మల్లికా సుమా
వళియన బల్లిదంబులును, వల్లులనన్ భుజముల్ చివుళ్లనన్
దొలఁకెడు పాణులుం గలిగి తోరపుఁ బూపులు సొంపునింపఁ జె
న్నలరు వసంతవల్లరి సురాధిపుఁ గొల్వఁగ వచ్చె నయ్యెడన్॥ ౪

చ॥ పిరిసినపూవుగుత్తుల స్రవించెడు తేనియలాని యామునం
బరిగొని యాడు తుమ్మెదల పాటలచే, బలునీటుఁ గాంచె న
ప్పరిసరసీమనుండు నవపల్లవ కుట్మల పుష్ప మంజరీ
పరివృత భూజసంతతులు వయ్యెర ముంకువ రచ్చపట్టులై॥ ౪

చ॥ బలితపుఁ గొప్పులా ప్రమదవపల్లవపీలలఁ గ్రాలు వాతెఱల్
వలుదచను ల్పెడంగు నిడువాలికచూపులుఁ బల్కునేర్పులున్
వెలజిగి మించుమోములును నిద్దపుఁ జెక్కులుఁ గల్గి రూపపుం
బలు గరువంబు పంచికొన భామినులొప్పిరి యుర్వి నిక్కలిన్॥ ౪౬

కపిలాదిత్రికాయోపాఖ్యానము.

చ॥ జలజభవుండు గూర్కు తఱిఁ జాపలబుద్ధి శ్రుతిప్రపంచమున్
బలభుజుఁ డర్థిదొంగిలి యభంగురతన్ జలరాశి డాఁగ బ

ల్బలమున రక్కసుం గెడపి చయ్యనఁ బ్రాఁజదువుల్ విరించి క
ర్పిలి దయివాలు నీవు ఘనమీన విభుండొగి నన్నుఁ గావుతన్॥

॥ఘనవక్షో భమగాఁ గుమారుఁ గడు బాముల్వెట్టుచున్ శౌరి నీ
సవిధస్తంభమునందుఁ జూపుమని యా స్తంభంబుఁ జే వ్రేయ ను
ద్భవమై దుర్మదరాక్షసుం జమరి భక్తశ్రేష్ఠుఁ బ్రహ్లాదుఁ గం
దువతోఁ బ్రోచిన నారకేసరినిఁ గొల్తున్ భక్తినైవాఱఁగన్॥

శా॥ కని మొక్కన్ గో తిలకం బుదగ్రతరు శాఖానూనప్రచ్ఛాదన
త్వ నిగూఢోగ్రతమో వికారముఁ గరివ్యాఘ్రాది సద్రా విని
ద్ర నితాంతోద్ధిత నాసికాపుట గళద్గాథ ప్రఘూత్కారమున్
ఘన గర్జోపమరౌద్ర సింహ నినదాక్రాంతంబుఁ గాంతారమున్॥

॥ కందని మేనితో నిలుఁగు గాదని డెందముతోడ వక్రవుల్
జిందని కన్నవన్నెలయు తేరుచితో వినయంపుఁ జెంపుతోఁ
గ్రందున సన్నగిల్లి పతగాల్పడనట్టి యొలుంగుతో భయ
స్పందము చెందక న్మహిత చాతురి నిట్లనె ధేనువంతటన్॥

చాటువులు.

॥మదగజయాన! చెక్కులనమర్చిన కస్తురిపత్త్రిభంగమున్
జెదగదు, గుబ్బచన్నులను జెందినగంధము చెట్లు దత్తులన్
బొదరెడు కజ్జలంపుఁగఱ వోవదు, పీడెపుమోవిఁ గెంపుడా
ల్వదల దిదేమి? నీయలుకవల్లనొ, నీపతి బాలుఁ డౌటనో॥

సీ॥ కాంతజాతికళయుఁ గనలేని విభుఁడింద్ర।భోగియైనవాని పొందుకంటె
నతను శాస్త్రవేదియగు కాంతుతోడిస।ల్లాపమొసఁగు ముదము లలనకెపుడు॥

॥ సారము నసార మరయంగ నేరకుండు।యువతిసంభోగ సామ్రాజ్య యుక్తికంటె
సార విద్యోష్ఠి దుత్కంఠచారువీక్ష।ణావళులె యౌవనులకింపు నమరఁజేయు॥

॥కలదాకవాపి మింట నటఁ గన్పడు బంగరుమెట్ల నీలపుం
జెలువపుఁ బిన్నత్రోవ పయిఁ జెన్నగు చందనయుక్తి జోడుగా
మల తెసఁగుం గృతార్థి సుగమంబులు మీఁద సుధాంశుసమ్ముఖం
బలవడుచుండుటన్ సులభమా నమృతం బటఁ జేరువారికిన్॥

6. ఈ వేంకటగిరి సంస్థానమువా రిదివరకనేకగ్రంథముల రచియించుచు రచియింపించుచు, నట్టివానిముద్రింపించి ప్రకటించుచుం దత్కర్తల సన్మానించుచు భాషాభిమానులగు విద్యావేత్తులకుం దమ గ్రంథములూరక పంపుచు నుండు నట్టివి యనంతయు నందఱకుం గరబదరామలకము. వీరు చేయించిన "శిశుపాలవధ మహాకావ్యము"ని 1904 సంవత్సరపుం బట్టపరీక్షకుం జనువిద్యార్థిబృందమునకంతకు నుచితముగ నిచ్చినారన్న విషయమే వారి భాషాభిమానితను జెప్పక చెప్పుచున్న గదా- వీరు విద్యాసాగరమున సత్స్రోతసహాయతచే సంతతము సంచరించి పుడిసిగినముత్తెంబులంబోలు పొత్తంబుల నలవఱకొనుచుందురు. అట్టి గ్రంథములలో నిదియొకటియై యున్నది. ఈగ్రంథము ముద్రించునట్టివిషయములో వారియభిప్రాయమిట్లు తేటంబఱచిరి.

"మేము పంపినంతమాత్రమున నిది ముద్రణీయంబని యెన్నవలదు. ఇందలి నూతనపద్యములు మూలానుసారములవునా, కావా, కవితయందేదేని లోపమున్నదా, యిదియంతయు నితరులవలనం దెలియందగినది- మేము చేయించినమాకునింపుగా నేయుండును- అట్లుగాదు- తమవంటివారివలనం దదంశంబులెల్ల నెఱింగి యుక్తముగా నున్నచో ముద్రించునదియనియుం గానిచో ముద్రింపం దగదనియు మా యభిప్రాయము-"

అనివారు 23-11-03న వ్రాయించిన లేఖ లేఖుల శుభలేఖంబోలి యున్నది గదా- మఱియు వీరిట్టి లోకోపకారకములైన కార్యము లనేకములు చేయుచు యున్నారు- విద్యావిషయికముగం బ్రవర్తించువారికి నూర్లకొలంది సహాయము జేసి యున్నారు- చేయుచున్నారు- చేయంగలరు- ఇట్టిసంస్థానము సర్వజ్ఞసింగమనీని మొదలుగ నేటిదనుక "విద్వత్సంస్థానము" నాం బ్రసిద్ధివహించినట్లె యిప్పటికి నధిక సంపత్సమృద్ధితో నిలలలి వెలయుంగావుతము.

పూం౦ ||

నెల్లూరు,
15-2-04.

"అముద్రితగ్రంథచింతామణి"
పత్రికాధిపతి

—:o:—

శ్రీరస్తు.

శ్రీ మహాభారతారణ్యపర్వమునందలి

యక్షప్రశ్నములు.

ప్రాచీనము. మ॥ విను మేనాక్కబకంబ నిక్కొలను పృథ్వీనాథ నా సొమ్ము నీ।
యనుజుల్ మద్వచనంబుఁ గైకొనక తోయస్వాదులై యివ్విధం।
బునఁ బ్రాణచ్యుతిఁ బొందిరీవునుఁ గడున్మోహంబునన్ సాహసం।
బున కుంజొచ్చిన నట్లయయ్యెదు సుమీ మున్నన్న వారించితిన్॥

ప్రా. క॥ ఏనడిగిన యర్థములకు। భూనుత యుత్తరములిచ్చి పొలుపారఁ బయః।
పానము సేయుము నావుడు। నానిర్మలచరితుఁ డంబరాభిముఖుండై॥

ప్రా. వ॥ అయ్యా నీవు బకరూపధరుండవైన రుద్రుండవో పావకుండవో పవనుండవో యట్లుగాని నాఁడు కులపర్వతప్రతిములైన నాతమ్ములం బడఁద్రోఁచునట్టి బలంబు పులుఁగులకుం గలదే దేవాసురగంధర్వయక్షాదులకు దుర్జయులైన యివ్వీరుల నిట్లు సేసి నీవు కానివాఁడవోలెఁ దొలంగియున్నవాఁడవు నాకు నద్భుతభయంబు లొక్కటం బొడమెడు నీ వెవ్వఁడవు నీ తలంపెయ్యది చెప్పి నా హృదయవేదన నపనయింపవే యనిన నదృశ్యభూతం బిట్లనియె॥

ప్రా. ఆ॥ కౌరవేంద్ర బకముగా ననునే వినుమొక్క। యక్షవరుఁడ నిచట నస్మదీయ।
నిష్కృతిఁ జేసిపడిరి నీతమ్ములందఱు। ననుచు నాతఁడంబ యతని యెదుర॥

ప్రా. మ॥ నిలిచెం దాళసమున్నతాంగుఁడు మహానిర్ఘోషసంతర్జితా।
ఖిలభూతప్రకరుండు దీర్ఘవిపులగ్రీవుండు దంష్ట్రాసము।
జ్జ్వలవక్త్రుండు విరూపలోచనుఁడు తీవ్రస్ఫారతేజోఘనుం।
డలఘుం డాసరసీతటాగ్రమున నయ్యక్షుండు ఘోరాకృతిన్॥

ప్రా. వ॥ ఇట్లునిలిచి కౌంతేయాగ్రజున కిట్లనియె॥

ప్రా. క॥ నాయనుమతి లేకుండఁగ। నీయుదకముఁ ద్రావిరేని నెవ్వారైనన్।
ధీయుత చత్తురు నీవటు। సేయవు సమ్యగ్విచారశీలుఁడవగుటన్॥

ప్రా. వ॥ కావున మదీయంబులగు ప్రశ్నంబులకుత్తరంబులు సెప్పుమనిన నతండు మహా
త్మా నీ చిత్తంబునకు సరివచ్చునట్లుగాఁ జెప్పనా బోటివానికి శక్యంబగునే
యైనను నా నేర్చువిధంబునం జెప్పెద నడుగుమనిన నయ్యక్షుండిట్లనియె॥

ప్రా. క॥ దినకరు నెయ్యది నడపును। దినకరు నెవ్వారు గొలిచి తిరుగుదురద్దే।
వుని యస్తమించు నేమిట। ననఘ తదాధారభూతమది యెయ్యదియో॥

ప్రా. తే॥ అనిన ధర్మజుఁ డిట్లను యక్షుహితుని। నడపు బ్రహ్మంబు సురకోటి నడచుఁ గొలిచి
ధర్మమున నస్తమితుఁడగుఁ దపనుఁ డమ్మ। హాత్మునకు సత్యమాధారమండ్రు [బుధులు॥
వ॥ అనిన విని యక్షుం డిట్లనియె॥

ప్రా. క॥ ఏమిట శ్రోత్రియుఁ డగు జను। నేమిటఁ గడు మహిమ వడయు నిమ్మగఁ బురుషుం
డేమిట సహాయయుతుఁ డగు। నేమిట నగు బుద్ధిమంతుఁ డేర్పడఁ జెపుమా॥
వ॥ అనిన నతం డిట్లనియె।

ప్రా. క॥ శ్రుతమువలన శ్రోత్రియుఁ డగు। నతుల తపోయుక్తిఁ గడు మహత్త్వము వడయున్
ధృతిచే సహాయయుతుఁ డగు। నతిశయముగ బుద్ధిమంతుఁ డగు బుధసేవన్॥
వ॥ అని చెప్పిన నన్నరదేవోత్తమునకు వెండియు నప్పురుషుం డిట్లనియె.

ప్రా. తే॥ ఏమి కతమున భూదేవుఁ డెసఁగు దేవ। భావమున నాతనికి సాధుభావ మెవ్వి
ధమున నగున సాధుత్వ మెద్దానఁ జెందు। మానుషుండగు నాతఁ డేదానఁ జెపుమ॥

ప్రా. చ॥ అనవుడు ధర్మజుం డనియె నధ్యయనంబున దేవభావముం। గను నవనీసుప
ర్వుఁ డధిక వ్రతశీలత సాధుభావమా। తనికి విశిష్టవృత్తి దిగఁద్రావి యసాధు
వనంగనుండు శౌ। చనియతి లేక మృత్యుభయసంగతి నాతఁడు మానుషుండగున్॥
వ॥ అనవుడు యక్షుం డిట్లనియడిగె.

నూ. తే॥ దేవభావంబ దెట్లు క్షత్రియులకొదవు। సత్పురుషులాదు రే ధర్మసరణి వారు।
మనుజభావంబు వారికే మాడ్కి నవురు। వారలకసాధుభావ మే వలనఁ గలుగు॥

వ॥ నావుడు కుంతీనందనాగ్రజుం డిట్లనియె.

నూ. ఉ॥ వారికి దేవభావ మనవద్యశరాస్త్రకళావిభూతిఁ జె।
న్నారును సజ్జనత్వమదియజ్ఞమునన్ లభియించు నేయెడన్।
భీరుత మానుషత్వమునిపించును నార్తులఁ బ్రోవకుండినన్।
ధారుణిపై నసజ్జనతఁ దాల్తురు వారలు నిక్కువంబుగన్॥

వ॥ అనిన నయ్యజాతశత్రుని యక్షుండిట్లని ప్రశ్న మొనర్చె.

※ సూ. క॥ యజ్ఞపుసామం బొకఁడెది। యజ్ఞంపు యజుస్సు వాఁగ నది యొకఁడెదియో।
యజ్ఞము నొకఁడెది నడపును। యజ్ఞంబెద్దాని మీఱకలరెడిఁ జెపుమా॥

వ॥ అనియడుగుటయుఁ బాండవజ్యేష్ఠుండిట్లనియె॥

※ సూ. క॥ యజ్ఞపుసామము ప్రాణము। యజ్ఞంపు యజుస్సు చిత్తమై యలరెడు నా।
యజ్ఞమును బుద్ధి నడపును। యజ్ఞంబా బుద్ధి గడువ కలరెడి వినుమా॥

వ॥ నావుడు నమ్మానవేంద్రు నద్దివ్యపురుషుండిట్లని ప్రశ్న మొనర్చె.

సూ. చ॥ అనిమిషతృప్తికారులకు నబ్బెడు మేటిఫలంబ దెద్ది పే।
ర్మినిఁ బితృదేవతల్దనియ మేలెది గల్గు ధరాతలంబునన్।
మనుజనకెట్టి సాధనము మానక నూర్చుఁ బ్రతిష్ఠ సంతతిం।
జనవర శ్రేష్ఠ మెయ్యది పొసంగ నెఱుంగ వచింపు మీయెడన్॥

వ॥ అనిన నజ్జనవల్లభుండిట్లనియె.

సూ. చ॥ అమరులఁ దన్పువారలకు నబ్బెడు మేటిఫలంబు వృష్టి పే।
ర్మిమిఁ బితృదేవతృప్తియలరించు మహోపవనాదివృద్ధిగో।
సముదయ యుక్తి సెంతయును సంఘటియించుఁ బ్రతిష్ఠ ధాత్రిపై।
నమరుచునుండు సంతతుల నారయఁ బుత్త్రుఁడు మేలుసూడఁగన్॥

వ॥ అనవుడు నమ్మహాపురుషుండు వెండియు నిట్లని ప్రశ్న మొనర్చె.

♦ సూ. తే॥ ఇంద్రియసుఖంబులందు చనిలను బుద్ధి। మంతుఁడయి సర్వభూతసమ్మతుఁ
డునగుచు। జనసమర్చితుఁడగుచునే జనుఁడుమనియుఁ। జచ్చనటువంటి
వాఁడగు జనవరేణ్య॥

వ॥ అనుటయు ధర్మనందనుండిట్లనియె.

※ ఈ యజ్ఞమనునది జ్ఞానయజ్ఞము గాని కర్మయజ్ఞము గాదని సంస్కృతభారత వ్యాఖ్యానమున వ్రాయఁబడియున్నది. కాఁబట్టి తదనుగుణముగా నీప్రశ్నోత్తరముల కర్థముం జేసికొనవలయు.

♦ సర్వభూతసమ్మతుఁడు, జనసమర్చితుఁడు, అనఁగా డంభమునకొఱకు దానాదులు చేసి పలువురచేతఁ గొనియాడఁబడువాఁడని సంస్కృతవ్యాఖ్యానమనున్నది కాఁబట్టి పై రెండుశబ్దములను దదనుగుణముగ నర్థముం జేసికొనవలయు.

సూ. తే॥ వేల్పులకు నతిథులకును భృత్యులకును। దనరఁ బిత్రుదేవతలకును దనకుఁ జేర్చి
నేవురకుఁ బంచికొనకుండు నెవ్వఁడట్టి। వాఁడు జీవచ్ఛవంబగు వసుధలోన

ప్రా. చ॥ విని మగుడంగ వాఁడు పృథివీపతిఁ జూచి ధరిత్రికంటెఁ బ్రవేఁ।
కనయగు దాని నాకసముకంటెఁ గడుం బొడవైనదాని గా।
డ్పునకును నెక్కుడై జవము పొంపిరివోయెడు దానిఁ బూరికం।
టెనుదన నచ్చైన దానిని ఘటింపఁగఁ జెప్పుము నాకు నావుడున్॥

వ॥ అమ్మనుజోత్తముఁ డయ్యక్షోత్తమున కిట్లనియె.

ప్రా. ఆ॥ తల్లి ప్రేఁగు సువ్వొధరణికంటెను నాక। సంబుకంటెఁ బొడవు జనకుఁ డరయ
గాడ్పుకంటె మనసు గడుశీఘ్రగతి తృణో। త్కరముకంటెఁ జింత కరము దఱచ

వ॥ అనిన నంబరచరుండతని కిట్లనియె.

ప్రా. తే॥ మొనసి నిద్రించియును గన్నుమూయ దెద్ది। పుట్టియును జేతనత్వంబు వొరయ దెద్ది
యరయ రూపుఁ గల్గియు హృదయంబు లేని। దెద్ది వేగంబు కతమున నెద్ది వొదలు

ప్రా. తే॥ అనినఁ గన్నుమూయదు సుప్తమయ్యు మీను। పుట్టియును గ్రుడ్డు చేతనం బొరయ
కుండు। హృదయరహితంబు ఱారూప మేఱు రయము। కతన వర్తించునని
చెప్పెఁ గౌరవుండు॥

ప్రా. వ॥ అనిచెప్పిన నయ్యక్షుండు తనితోఁ దెరువునడచువానికి రోగార్తునకు గృహస్థునకు మృతిఁ బొందినవానికి నెవ్వరెవ్వరు సఖ్యంబులనిన నప్పాండవముఖ్యుఁడు నలువురకుం గ్రమంబున సార్థంబును వైద్యుండును సద్భార్యయుఁ గృతంబగు ధర్మంబును బరమమిత్రంబులనిన శ్లాఘించుటయు వాఁడు వెండియు నిట్లనె.

సూ. ఆ॥ అఖిలభూతములకు నతిథి యెవ్వఁడు సనా। తనపుధర్మ మెద్ది తనరు మోక్ష।
సాధనంబ దెద్ది జగమంతయును నెద్ది। యేర్పడంగఁ జెప్పుమిద్ధచరిత॥

వ॥ అనవుడు యుధిష్ఠిరుండిట్లనియె॥

※ చ॥ అతిథి సమస్తభూతములకగ్ని గవామృతమా ఘృతాదులన్।
సతతముఁ జేయు సోమమె సనాతనధర్మము దే చెలంగు నీ।
క్షితిపయి మోక్షపుంబద మొగిం ఘటియింపఁగఁ జేయుమార్గమీ।
యతులితమై తనర్చు జగమంతయు వాయువు యక్షసత్తమా॥

※ ఈ పద్యము సంస్కృతవ్యాఖ్యానముంబట్టి విపులముగ వ్రాయఁబడినది.

సూ॥ వ॥ అని చెప్పిన నమ్మహాపురుషుండు క్రమ్మఱనిట్లని యడిగె.

సూ. తే॥ ఒకరుఁడెవ్వఁడు విచరించుచుండు నెవఁడు। జన్మమొందియు వెండియు జన్మ
మొందు। హిమమునకు మందదెయ్యది యేర్పడంగ। నన్నియును నుంచుటకుఁ
బాత్రమైనదెద్ది॥

వ॥ అనుటయు నక్కురుకులోత్తముం డిట్లనియె.

సూ. క॥ ఇనుఁడొక్కరుఁడు విచరించును। జనియించును గ్రమ్మఱ నంగఁ జంద్రుఁడు హిమం।
బునకగ్ని మందు సకలం। బును నుంచఁదగిన పాత్రి భూమి యనంగన్॥

వ॥ వారిచరుండు వెండియు నిట్లని యడిగె.

ప్రా. క॥ ఎయ్యది ధర్మమునకుఁ గుదు। రెయ్యది యాశ్రయము కీర్తికిమ్మగు మార్గం
బెయ్యది సురలోకమునకు। నెయ్యది సుఖములకు నిక్కమేర్పడఁ జెపుమా॥

వ॥ అని యడుగుటయు.

ప్రా. క॥ అమరఁగ దాక్షిణ్యము ధ। ర్మమునకుఁ గుదురంక్ష కీర్తికి మహిమ నెలవు దా।
నము సత్యము సురపురి మా। ర్గము శీలము సంశ్రయము సుఖంబుల కెల్లన్॥

వ॥ అని యుధిష్ఠిరుం డెఱింగించిన వెండియు.

ప్రా. చ॥ నరునకు నాత్మయెవ్వఁడు ఘనంబుగ దైవికమైన చుట్టమె।
వ్వరతనికిం బ్రియమగు వర్తనమేమిటు నిర్వహించు భూ।
వర యతఁడేమిపూని యనవద్యతఁ బొందు నెఱుంగఁ జెప్పుమీ।
వరుఁడుగనన్న నక్కురుకులాగ్రణి యాతనితోడ నిట్లనున్॥

ప్రా. తే॥ ఆత్మజుఁడు సువ్వె పురుషున కాత్మయయ్యె। నాతనికి భార్య దైవికమైన చుట్టు।
మతని జీవిక పర్జన్యుకతనఁ జెల్లు। నతఁడు దానముఁ గొనియాడి యతిశయిల్లు॥

వ॥ అనిన నయ్యమర్త్యుం డిట్లని పృచ్ఛం గావించె.

సూ. తే॥ ధనముసుగడింప మేటి సాధనమ దెద్ది। ధనములందున మేలైన ధనమ దెద్ది।
లాభములయందు నుత్తమలాభ మెద్ది। సుఖములందున వరమైన సుఖమ దెద్ది॥

వ॥ అనుటయు భారతుం డిట్లనియె.

సూ. చ॥ ధనముఁ గడింప నిచ్చలు దాక్ష్యము మేలగు సాధనంబగున్।
ధనములలోన మేలు సతతంబు శ్రుతంబగుచుండు ధాత్రి నో।

యశఃసుపర్వ్య లాభములయందు నరోగము శేమిమేలగుఁజె।
బానరుసుఖంబులందుఁదలపోయఁగఁ దుష్టి సమంజసంబగుఁజె॥

ప్ర. చ॥ అనఘ నిమేటిధర్మమగునట్టిది యెయ్యది యెట్టిదెప్పుడుం।
గనియఁగఁబండియుండు వెసకఁబుగ నెయ్యది నిగ్రహించినన్॥
దనరుప్రమోదసిద్ధి నియతంబుగ నెవ్వరితోడిసంధియుం।
మను వికలంబుగాదు పరితోష మెలర్ప నుపన్యసింపవే॥

వ॥ అని దివ్యుండు వలికిన నాదివ్యబోధనుండిట్లనియె.

ప్ర. తే॥ వినుమహింసయనఁగఁజను మేటిధర్మంబు। యోగకర్మమెపుడు నానరఁబండ
యుండుమనసుక్రొవ్వఖండింపఁగా మోద। మెసఁగుసుజనసంధి యెడలదెండు

ప్ర. వ॥ అనితెలిపిన నయ్యక్షుండు ధర్మనందనుతో మనుజుండెయ్యది పరిత్యజించి
సర్వజనప్రియుండును నిశ్శోకుండును నర్థవంతుండును సుఖియును నగు
ననిన నమ్మహీపతి యతనికిట్లనియె.

ప్ర. తే॥ సర్వజనసమ్మతుండగు గర్వముడిగి। క్రోధ మడఁచి శోకము నొందఁ డగును
గాఁడు। వినవె యర్థాఢ్యుఁడగు లోభ మొనర విడిచి। తృష్ణ వర్జించి సౌ
ఖ్యంబు తెరువుగాంచు॥

వ॥ అనిన నాయక్షుండు మఱియునిట్లనియడిగె.

సూ. క॥ దానము భూసురునందే। మా నట నర్తకుల నేమియగు భృత్యులయం।
దైనను నేమగు నృపులం। దైనఁబ్రయోజనము దేమియగు ధర్మసుతా॥

వ॥ నావుడుఁ బూరుకులుండిట్లనియె.

సూ. తే॥ అవని సురునందు ధర్మార్థమగును దాన। మదియు నట నర్తకులను యశోర్థ మరయ
భృత్యులందును భరణార్థ మెసఁగు మందు। నవనిపాలురయం
భయార్థ మొనరు॥

వ॥ అనిన నమ్మాయావిచక్షణుండిట్లని పృచ్ఛ మొనర్చె॥

సూ. క॥ జగమావృతమగు దేనను। దగ దేనఁ బ్రకాశమడఁగుఁ ద్యజియించె డేదు వాఁ
డగు దేన సఖుల స్వర్గం। బు గమింపఁగరాదు దేనఁ బోలుపుగఁ జెపుమా॥

వ॥ అనియడిగిన నప్పుడమిఱేఁడతనికిట్లనియె.

సూ. తే॥ లోకమజ్ఞానవృతమగుఁ బ్రాకటముగఁ। దమమునఁ బ్రకాశమలరదు దగఁ
దృజించు। మిత్రముల లోభము ననుగమింపరాదు। సంగమునఁ జేసి స్వర్గం
బెసంగ వినవె॥

వ॥ అనవుడునయ్యమరవరుండు పదంపడి ప్రశ్నమొనర్చె॥

సూ. క॥ పురుషుఁడు మృతుఁడెట్లయ్యెడు। నరయఁగ రాష్ట్రంబు మృతమనయ్యెడు నెట్లు।
ద్ధర శ్రాద్ధమెట్లు మృతమగుఁ। బరికింపఁగ యజ్ఞమెట్లు పరఁగు మృతంబై॥

వ॥ అనిన ధర్మాత్మజుండిట్లనియె.

సూ. క॥ మృతుఁడగు దరిద్రపురుషుఁడు। మృతమనధిపరాష్ట్రమెన్న మృతసూత్రికసఁ।
యుతుఁడౌ దవని శ్రాద్ధము సంతతమును సవనంబు మృతము దక్షిణ లేమిన్॥

ప్రా. తే॥ అనిన నతఁడు లోకమునకెయ్యదియు దిక్కు। జలమువన్నమానెద్దాన
సంభవించు। విషమనంగ నెయ్యది శ్రాద్ధవిధికి నెద్ది। సమయమనిన నిట్లని
చెప్పె జనవిభుండు॥

ప్రా. తే॥ సజ్జనులు దిక్కు సూవెయ్యా సర్వమునకు। నభము ధరణియు జలమునన్నమ్ము
నుద్భ। వింమ నెలవులు విషమగు విప్రధనము। లమర శ్రాద్ధకాలము బ్రాహ్మ
ణాగమంబు॥

వ॥ అనిన నయ్యక్షుం డమ్మహీపతి నిట్లనియడిగె.

సూ. క॥ తపమునకు లక్షణంబెది। యుపమింపఁ దమంబదెట్టు లొనరెడి క్షమయె।
ట్లుపలుకఁబడు వివరింపుము। త్రపయనఁగా నెద్ది పాండురాజకుమారా॥

వ॥ అనిన నద్ధర్మకోవిదుండిట్లనియె.

సూ. తే॥ తపమనఁగ నైజధర్మవర్తనము దమము। నాఁగ మనమునోదమంబ ద్వంద్వముల
నోర్చు। టరయ క్షమ నాఁగఁ బరఁగు నిద్ధరణియందు। వఱలు త్రప నా నకార్య
నివర్తనంబు॥

వ॥ అని చెప్పిన నిర్జరవరుండిట్లనియడిగె.

సూ. క॥ జ్ఞానమనఁగ నెయ్యదియగు। మానుగ శమమనఁగ నెద్ది మఱిదయ యన నే।
జ్ఞానునఁ దగునది యోయమ। సూనుఁడ యార్జవమదెద్ది చొప్పడఁ జెపుమా॥

వ॥ అనినఁ బాండవాగ్రజుండిట్లనియె.

సూ. తే॥ సరసితత్త్వార్థమెఱుఁగుట జ్ఞానమాను। శమమునాఁగను జిత్తప్రశాంతతయగు

దయయన సమస్తజీవసుఖాభిలాష। సర్వసమచిత్తవృత్తియూర్జవ మాఁ నూ వె॥

వ॥ నావుడు నమ్మహాపురుషుండు మఱియు నిట్లని యడిగె.

సూ. తే॥ ఎవఁడు నరులకజయ్యశత్రువు వచింపు। మెద్దితుద లేని తెగులయి యొప్పఁగ
చుండు। సాధువన నెట్టిఁడగును నసాధువనఁగ। నెట్టివాఁడగు నాయుండ
ధాత్రీశముఖ్య॥

వ॥ అనవుడు భరతర్షభుండిట్లనియె.

సూ. తే॥ అలుకదుర్జయశత్రువౌ నంతమొంద। నట్టితెగులులోభంబగు నఖిలభూత
హితుఁడు సాధువ సాధునై యెసఁగుచుండు। నదయుఁడైన నట్టివాఁడు మహాత్మ యసన॥

వ॥ యక్షుండు మఱియు నిట్లనియడిగె.

సూ. క॥ ఎయ్యది మోహంబనఁ జను। నెయ్యదిదగు మానమనఁగ నిల నాలస్యం॥
బెయ్యదియగు శోకంబన। నెయ్యదియగుఁ జెప్పవలయు నిద్ధవిచారా॥

వ॥ అనిన మానవేంద్రుండిట్లనియె.

సూ. తే॥ మోహమనధర్మమూఢత మొనయుచుండు। మానమాత్మాభిమానిత్వ మాను
నలస। భావమగు ధర్మనిష్క్రియత్వంబు శోక। మనఁగ నజ్ఞానమని చెప్పనగును దేవ

వ॥ అని చెప్పిన విని యతని నద్దివ్యుండు క్రమ్మఱ నిట్లనియడిగె.

సూ. క॥ మును వెద్దానిని స్థైర్యం। బని చెప్పిరి ధైర్యమెయ్యదని చెప్పిరి నా।
మ్మని స్నానంబన నెయ్యది। యొనయం దానంబనంగ నెయ్యది చెపుమా॥

వ॥ నావుడు నయ్యుంయమవంశభూషణుండిట్లనియె.

సూ. తే॥ స్థిరత నిజధర్మమునునంట చెల్లు స్థైర్య। మనఁగ నింద్రియదమనంబ యౌ మరు
ధైర్య। మిలమనోమలినత్యాగ మెసఁగు స్నాన। మమరు భూతావనమె దాన
మమరవర్య॥

వ॥ అని యుపన్యసించిన నద్దేవోత్తముండు వెండియు నిట్లనియడిగె.

సూ. క॥ అరయఁగఁ బండితుఁ డెవ్వఁడు। పురుషులనాస్తికుఁ డెవండు మూర్ఖుం డెవఁ
డా। బరఁగు నది కామమై మ। త్సరమన నెయ్యది వచింపు ధరణీరమణా॥

వ॥ అనినఁ గుంతీనందనుండిట్లనియె.

* సూ. చ॥ అరయఁగ ధర్మవేది బుధుఁడౌ సురభూసురులందు నమ్మికం।

---

* ఈ పద్యము వ్యాఖ్యానము ననుసరించి పెంచివ్రాయఁబడినది.

ఘోరయసివాఁడు నాస్తికుఁడు మూర్ఖుఁడునుం దలఁపంగ వాఁడగుఁ।
గరిమఁదనర్చు సంసరణ కారణవాసన కామమెన్నని।
ధ్ధరణిని మత్సరంబనఁగఁ దద్దయు మానసతాపమై తగుఁ॥

వ॥ అనవుడు నన్నరవోత్తము నాసురోత్తముండిట్లని ప్రశ్నమొనర్చె॥

హ- తే॥ అవనిపాలవర యహంకారమన నెద్ది। దంభమనఁగ నెద్దితనరుచుండు।
దైవమనఁగ నెద్దితగును పైశున్యము। నంగనెద్ది తెలుపు నలువుమీఱ॥

వ॥ నావుడు రాజవరుండిట్లని వచియించె-

ధూ- తే॥ కరము నజ్ఞానమే యహంకారమగును। దివిరిధర్మధ్వజంబు నెత్తించునదియ।
దంభమగు దానఫలమగు దైవమన్య। నిందయే పిశునత్వమై నెగడుననిన॥

వ॥ వినియమ్మహాభూతంబు పదంపడి యిట్లని ప్రశ్నంబొనర్చె॥

ధూ- క॥ కామము నర్థముధర్మము। వేమఱును బరస్పరంబు వికటించుఁగదా।
యీ మువ్వురకైరుధ్యముఁగను। నీమూఁటికి నెట్లులొక్కయెడఁ గూడుటగుఁ॥

వ॥ అనవుడుఁ గౌంతేయాగ్రజుండిట్లని యుపన్యసించె-

రూ- క॥ ఒనరఁబరస్పరవశవ। ర్తనధర్మము భార్యయనుబరఁగు నప్పుడుదా।
నౌనఁగూడు నాకటుఁగూటమి మనుకొనిధర్మార్థకామముల మూఁటికొగిఁ॥

వ॥ అవిన మఱియునిట్లని యడిగె.

నూ- క॥ భరతకులదీప యక్షయ। నరకము ప్రాప్తించుదేన నరునకుసీవా।
వరప్రశ్నమునకు వెసను। త్తరమును వాక్రువ్వుమనిన ధరణిపుఁడనియెఁ॥

నూ- సీ॥ దీనతయాచించితిరిగెడు భూదేవుఁదనయంతవాహ్వానమొనరఁజేసి
యటువెన్కలేదని యనువు నెవ్వండువాఁడక్షయ్యనరకంబు ననుభవించు
ధర్మశాస్త్రముల వేదముల విప్రుల దేవతలఁ బిత్రుదేవతా ధర్మములను
నెవఁడుమిథ్యయటంచును వచించునాతండు నక్షయ్యనరకంబు ననుభవించు
ధనముగలిగియు లోభంబుఁదగిలిదాన। భోగవర్జితుఁడగుచు నెప్పుడునెవండు
పదఁపడియు లేదటంచునుబలుకువాఁడు। నక్షయంబగు నరకంబు ననుభవించు॥

వ॥ అనవుడు నమ్మహాకారుండిట్లనియడిగె-

మూ- క॥ కులమననో శ్రుతమననో। వెలయన్స్వాధ్యాయమననో వృత్తంబుననో।

కలిగెడు బ్రాహ్మణ్యము డెం। పల దీని వినిశ్చితంబుఁ దోఁపఁగఁ జెప్పుమా॥

వ- అనిన నతండిట్లనియె-

యూ- క॥ వినుకులమధ్యయనము శ్రుత। మును గాదిలఁ గారణంబు భూసురతకు నై
ష్ఠికజననుతమగు వృత్తం। బన ఘనకారణము సందియం బేమిటికిన్॥

యూ- తే॥ యత్నమున వృత్తము గాపనగును గదియు। నవని సురుఁ డోపి కావఁ గో
నగును గరము। క్షీణవృత్తుండు గామి నక్షీణుఁ డగును। వృత్త సహతు
హతుఁ డగు నెంచిచూడ॥

యూ- చ॥ శ్రుతులు పఠించువారు నవి చొప్పడఁ జెప్పెడువారు నన్యమా।
షితఁగల శాస్త్రసంతతులఁ జింతయొనర్చెడువారు నందఱున్।
సతతము మూర్ఖులున్ వ్యసన సంయుతులౌదు రెవండు సత్ప్రథ।
స్థితుఁడగుచుం గ్రియాకలనఁ దేరెడు నాతఁడె పండితుండగున్॥

యూ- తే॥ వృత్తమును బాసి నాలుగు వేదములను। జదివినను జాదజునకంటెఁ గొదువ
యతఁడు। సాగ్నిహోత్రుండు దాంతుఁడైనులరు వెవఁడు। వాఁడె పో నిక
వంబుగ బ్రాహ్మణుండు॥

వ॥ అని వాక్రుచ్చిన నవ్వియచ్చరుండు క్రమ్మఱ నిట్లని యడిగె-

యూ- తే॥ ఏమి పొందుఁ బ్రియంవదుం డేమి పొందు। విమృశితంబుగఁ బనిసేయు నుమ
తుండు। డేమి పొందును బలువు మనేకమిత్రుఁ। డేమి పొందంగలఁడు
ధర్మైషణుండు॥

వ॥ అని యడుగుటయు నయ్యెడయుం డిట్లని నుడివె॥

యూ- తే॥ ప్రియవచనవాది ప్రియుఁడగు నయము మీఱ। నరసి పని చేయువాఁడు జయ
నొందుఁ। గడఁక బహుమిత్రకరుఁడు సుఖంబు వడయు। ధర్మరతుఁడైన
డు సద్గతిని గాంచు॥

వ॥ వాఁడు నమ్మహాచతురుండు మఱియు నడిగె-

యూ- క॥ ముదమందు నెవ్వఁ డచ్చెరు। వెది యెయ్యది పంథ వార్త యెది యీనాల్గుఁ
విదితంబుగ వచియింపుము। బ్రదుకు దురవ్వలను నీదు బాంధవులనినన్॥

యూ- తే॥ దివసభాగంబులందు నైదిటను గాని। యాఱిటను గాని యాత్మగృహమ

శాకమైనఁ బచనంబొనర్చికొంచు ననృణియగుచు। నప్రవాసియునగు
వాఁడె యగుఁ బ్రమోది॥

మూ. క॥ దినదినమును భూతంబులు। సను మృత్యుసదనమునకు సరగన్ శేషిం।
చినయవి దలఁచు స్థిరత్వము। గనఁగా నాశ్చర్యమింతకన్నను గలదే॥

మూ. చ॥ నిలువదు తర్కమున్ శ్రుతులనేకములో మును లెందఱెందఱో
గలరు ప్రమాణమంచు మదిఁ గైకొననౌ మతమెట్టివానిదో
యలవుగ ధర్మతత్త్వము గుహాంతరమందు ననుండుఁ గావునన్
దెలిసిన పెద్దలెట్టి సరణిం జరిరయ్యది పంథ చూడఁగన్॥

మూ. మ॥ అలరన్ మోహమయాబ్జజాండఘటమందంభోజమిత్రాగ్నిచే
విలసద్రాత్రిదినేంధనంబుల నొగిన్వేఁగించి మాసర్తుసం
జ్ఞల దర్వీపరిఘట్టనంబులను గాలంబు భూతంబులన్
బొలివోకుండఁగ వండుఁ గాలుఁ డిదియే పో వార్త యొప్పెడున్॥

ప్రా. వ॥ అనిన యనంతరంబ యద్దివ్యుండతనితోఁ బురుషశబ్దవాచ్యుండెట్టివాఁడు
మఱియు సర్వధనియగువాఁ డెవ్వండు నిశ్చయింపుమనినఁ బాండవజ్యేష్ఠుం
డిట్లనియె॥

గా. క॥ దివము ధరణి నెంతటు। నివిడి మెఱయుచుండు నెవ్వని యశోరమ య
ట్టి విశిష్టచరిత్రుఁడు య। క్షవరా పురుషుండు నాఁ బ్రకాశతనొందున్॥

ప్రా. ఆ॥ ప్రియము నప్రియంబుఁ జెల్లగు సౌఖ్యదుః। ఖములు భూతభావికార్యములును
నెవ్వనికి సమంబులివి సర్వధనియనఁ। బరఁగుఁ జువ్వె యట్టి భవ్యుఁడనఘ॥

ప్రా. వ॥ అని వివరించినవిని యుధిష్ఠిరునకుఁ బ్రసాద మహితంబైన యవలోకంబు
నిగుడ నయ్యక్షవరుండు మహాత్మా మదీయంబులైన ప్రశ్నంబుల
సదుత్తరంబులిచ్చితివి నీవలనం బ్రీతుండనైతి నీ తమ్ములందొక్క
బులిచ్చెద నడుగుమనిన నతండు.

ప్రా. సీ॥ శ్యామాంగు నారక్తజలరుహనేత్రు సాలప్రాంశు నున్నత
నకులుని బ్రతికింపు నావుడు యక్షుండు భీమఫల్గును లతి
ప్రియులు నీకెంతయుఁ బృథివీశ వరిలో నాకనిఁ గోరక

తనుఁడు ధర్మాత్మజుఁడనియెను మాతండ్రియగు పాండువిభునకు మగువ లిద్ద
రందుఁ గుంతికొడుకునైన మువ్వురిలోన। నేను బ్రదికినాఁడ నింక మాద్రి
తనయులిరువురందుఁ దగ నొకరుండిప్డు। బ్రతుకవలదె చెప్పుమ పాడి తెలియఁ॥

ప్ర. ఆ॥ ధర్మనందనుండు ధర్మాత్ముఁడని యెప్డు। దగిలి జగమునన్నుఁ బొగడుచుండ
నట్టియేను ధర్మహానికి నోర్వఁ జు। మ్మెంతవచ్చెనేని యింత నిజము॥

ప్ర. వ॥ అనిన నీదైన ధర్మజ్ఞతకు మెచ్చితి నీ తమ్ములందఱు లబ్ధజీవితులయ్యెదరని
నాక్షణంబ విగతక్షుత్పిపాసులై యన్నలువురు నిద్రవోయి మేల్కనిన
సముత్థితులైనం జూచి విస్మితుండై ధర్మజుండిట్లనియె.

ప్ర. చ॥ నినునొకయక్షమాత్రుఁడుగ నెమ్మది నమ్మఁగనేర నియ్యెడన్।
జననుత నీవు నిక్కముగ శక్రుఁడవో పురసూదనుండవో
యనలుఁడవో సమీరుఁడవో యిట్టులు గాక జగన్నుతుండు మ
జ్జనకుఁడు ధర్మదేవతవొ సత్కృపఁ జెప్పుము నాకు నేర్పడన్॥

వ॥ అనిన నమ్మహాత్ముండు మందస్మితాననుండై యిట్లనియె.

ప్ర. మత్తకోకిల॥ ఏను ధర్ముఁడఁ జువ్వె రాజకులేంద్ర సత్యము శౌచముల్
దానముం దమముల్ శమంబును దాంతియున్ యశముల్ భరి
జ్ఞానయుక్తియు నాదుమూర్తులు సమ్మదంబున నిప్డు మ
త్సూనునుత్తమధార్మికున్నిన్నుఁ జూచువేడుక వచ్చితిన్॥

యక్షప్రశ్నములు సమాప్తము.

శుద్ధపత్రము.

పుట	బంతి	తప్పు	ఒప్పు.
4	7	సుంపఁదగిన	సుంపందగిన
6	1	యందు నరోగము	యందున రోగము
6	12	నమ్మహాపతి	నమ్మహీపతి
7	2	లోభము ననుగమింప	లోభమునను గమింప
7	5	నెట్లు	నైట్లి